క్లుప్తంగా

సమస్యలను పరిష్కరించాలి



నిజామాబాద్‌అర్బన్: జిల్లాలోని కేజీబీవీ, గురుకుల స్కూల్స్, సంక్షేమ హాస్టల్స్ సమస్యలను పరిష్కరించాలని యుఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు. ఈమేరకు వారు గురువారం నగర కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతుకు వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. నగర కార్యదర్శి మహేష్, సహాయ కార్యదర్శులు సంతోష్, అజయ్, విశాల్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల తనిఖీ



నిజామాబాద్ సిటీ: కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని పలు విద్యాసంస్థలను మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ గురువారం తనిఖీ చేశారు. ఆయా విద్యాసంస్థల్లో విద్యార్థులకు బోధిస్తున్న విద్య, పరికరాలు, విద్యార్థుల హాజరు, మౌలిక సదుపాయాలు వంటి అంశాలను పరిశీలించారు. వాణి ఒకేషనల్ జూనియర్ కాలేజీని తనిఖీ చేసి, కంప్యూటర్ ల్యాబ్‌లో ప్రాక్టిస్ చేస్తున్న విద్యార్థులతో మాట్లాడారు. నివేదికను కలెక్టర్‌కు అందజేసినట్లు కమిషనర్ తెలిపారు.

వ్యవసాయ కూలీలకు రూ.12వేలు ఇవ్వాలి



మోపాల్: కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు నెలకు రూ.వెయ్యి చొప్పున ఏడాదికి రూ.12వేలు ఇవ్వాలని ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు సాయాగౌడ్ డిమాండ్ చేశారు. మండలంలోని సిర్పూర్‌లో గురువారం ఆయన పేదలతో కలిసి మాట్లాడారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలన్నారు. ఈమేరకు డిసెంబర్ 2న చేపట్టనున్న చలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయాలని కోరారు. నాయకులు, గ్రామస్తులు నారాయణ, ఎర్రన్న, లక్ష్మీ, స్వరూప, రుక్మిణి, సాయమ్మ, సాయిలు పాల్గొన్నారు.

మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుంటాం



సుభాష్‌నగర్: రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో నగర మేయర్ పీఠాన్ని బీజేపీ కైవసం చేసుకుంటుందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు ధీమా వ్యక్తంచేశారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలోని ఖిల్లా రామ్‌మందిరం మండల పదాధికారుల సమావేశాన్ని గురువారం ఏర్పాటుచేశారు. కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా ఖిల్లా రామ్‌మందిర్ మండలంలో పార్టీ ఇచ్చిన లక్ష్యం కంటే ఎక్కువగా సాధారణ సభ్యత్వ నమోదు చేశారని తెలిపారు. నూతన పోలింగ్ బూత్ కమిటీలను వేసి పార్టీని మరింత పటిష్టం చేయాలన్నారు. మేయర్ పీఠాన్ని దక్కించుకోవడమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని సూచించారు. మండల అధ్యక్షుడు పుట్ట వీరేందర్, నాయకులు నాగరాజు, మఠం పవన్, సుందర్‌సింగ్ రాథోడ్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

'బాల కదంబం'లో కంజర్ విద్యార్థులు



మోపాల్: ఆలిండియా రేడియో ప్రసార భారతి ఆధ్వర్యంలో నిర్వహించే బాల కదంబం కార్యక్రమానికి కంజర్ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ఎంపికయ్యారు. వచ్చే వారం ప్రసారమయ్యే కార్యక్రమానికి సంబంధించి నాటికలు, పద్యాలు, పాటలు, కథలను గురువారం నగరంలోని న్యాల్‌కల్ రోడ్‌లోగల రేడియో స్టేషన్‌లో విద్యార్థుల ద్వారా ఆడియో రికార్డింగ్ నిర్వహించారు. హెచ్ఎం గోపాలచారి, ఉపాధ్యాయుడు గోపాల కృష్ణ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ వసంత, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వీడాలి

- 'ఫుడ్‌పాయిజన్' ఘటనపై స్పందించాలి
- విద్యార్థి సంఘాల డిమాండ్



నగరంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఏబీవీపీ నాయకులు

తెయూ(డిచ్‌పల్లి)/నిజామాబాద్‌అర్బన్: రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలు, కేజీబీవీలలో వరుసగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వీడాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు నాయకులు డిమాండ్ చేస్తున్నారు. కలుషిత భోజనం తిని ఒక విద్యార్థిని మృతి చెందడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమేనని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ గురువారం జిల్లాకేంద్రంతోపాటు తెయూలో విద్యార్థి సంఘాల నాయకులు నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. వర్సిటీ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో క్యాంపస్ లా కాలేజీ ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాకేంద్రంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అలాగే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సంఘ నాయకులు చెవుల్లో పూలు పెట్టుకొని నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ.. విద్యార్థులకు అందించే భోజనంలో నాణ్యత పాటించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. మృతిచెందిన విద్యార్థి కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. అస్వస్థతకు గురైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. తెయూ ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు శివ,

ఏబీవీపీ ఇందూరు విభాగ్ కన్వీనర్ కైరి శశి, నాయకులు సరిత, భవాని, సాగర్, వేణు, హరీష్, గణేష్, భానుప్రసాద్, రాకేష్, వంశీ, బాలకృష్ణ, మహేష్, రాము, అనిల్, దినేశ్, చక్రీ, ఆజాద్, సుశాంత్, అనిల్, సాయి కృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.





తెయూలో ధర్నా నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు.. నగరంలో చెవుల్లో పూలు పెట్టుకొని నిరసన

నాణ్యమైన సరుకులను వినియోగించాలి



సర్పల్లితండా కస్తుర్బాగాంధీ బాలికల విద్యాలయంలో బియ్యాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ అంకిత్

సిరికొండ: విద్యార్థుల భోజనం కోసం నాణ్యమైన సరుకులను వినియోగించాలని జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. మండలంలోని సర్పల్లి తండా వద్ద గల కస్తుర్బాగాంధీ బాలికల విద్యాలయం, సిరికొండ మోడల్ స్కూల్, హాస్టల్, అంగన్‌వాడీ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ గురువారం తనిఖీ చేశారు. ఆయా చోట్ల విద్యార్థుల భోజనానికి వినియోగిస్తున్న బియ్యం, నూనె ఇతర సరుకులను, కూరగాయలను ఆయన పరిశీలించారు. కేజీబీవీలో వంకాయలు బాగా లేకపోవడంపై ఆరా తీశారు. ఏజెన్సీ వారు సరఫరా చేస్తున్నారని సిబ్బంది ఆయనతో తెలిపారు. మోడల్ స్కూల్‌లో ప్రజాపాలన డాటా ఎంట్రీని పరిశీలించారు. ఆన్‌లైన్‌లో తప్పులు లేకుండా వివరాలను నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఎంపీడీవో మనోహర్‌రెడ్డి, తహసీల్దార్ రవీందర్‌రావు, ఎంపీవో తారాచంద్ తదితరులు ఉన్నారు.

విజయ డెయిరీ పాలు స్వచ్ఛమైనవి



పాల కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

నిజామాబాద్ రూరల్: విజయ డెయిరీ పాలు స్వచ్ఛమైనవని విజయ డెయిరీ మార్కెటింగ్ సూపరింటెండెంట్ సుమిత్ర అన్నారు. జిల్లా కేంద్రంలోని కంఠేశ్వర్ చౌరస్తా, ఆర్ఆర్ చౌరస్తా, వినాయక్‌నగర్, పులాంగ్ చౌరస్తాల్లో నూతనంగా నెలకొల్పిన కేంద్రాలను నిజామాబాద్ ఉపసంచాలకుడు నాగేశ్వరరావుతో కలిసి పరిశీలించారు. కేంద్రాల్లో పాలతో పాటు పాలనుంచి వచ్చే ఇతర ఉత్పత్తులను సైతం అమ్మకాలు చేపడుతున్నట్లు వివరించారు. జిల్లా వ్యాప్తంగా విజయ డెయిరీ పాడి రైతుల నుంచి 9500 లీటర్ల పాలను కొనుగోలు చేస్తున్నామని ఇందులో 5,500 లీటర్ల పాలు ప్రభుత్వానికి చెందిన గురుకుల పాఠశాలకు, ప్రభుత్వ అనుబంధ సంస్థలకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. మిగతా పాలను హైదరాబాద్ మెయిన్ బ్రాంచ్‌కు పంపుతున్నట్లు వివరించారు. విజయ డెయిరీ పాల ఉత్పత్తులను, అమ్మకాలను జిల్లాలోని ఆర్మూర్, బోధన్ పట్టణ కేంద్రాల్లో నూతన ఏజెంట్ల నియామకం చేపడుతున్నట్లు తెలిపారు. వారి వెంట సిబ్బంది ఉన్నారు.

జ్యోతిరావు పూలేకు ఘన నివాళి





నగరంలో పూలే విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న బీఆర్ఎస్ నేతలు.. బీసీ సంఘం ఆధ్వర్యంలో..

నిజామాబాద్ రూరల్/నిజామాబాద్ నాగారం: నగరంలో గురువారం బీసీ సంఘాల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా నగరంలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో, భీమ్ ఆర్మీ ఆధ్వర్యంలో నాయకులు వేర్వేరుగా పూలే విగ్రహం, చిత్రపటానికి పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సుధాకర్ నాయకులు బుస్స ఆంజనేయులు, ధర్మనం దేవేందర్, కొయ్యాడ శంకర్, శ్రీలత, గురుచరణం, వాసం జయ, రుక్మిణి, సత్యనారాయణ, జనార్దన్, భీమ్‌ఆర్మీ జిల్లా సెక్రెటరీ బత్తుల కిష్టయ్య, జిల్లా అధ్యక్షుడు మాదాలే అజయ్, వెంకటరమణ, విజయ్ సాలుంకే, సక్కి ప్రభాకర్, బిలీందర్ సింగ్ పాల్గొన్నారు.

సిరికొండ: మండలకేంద్రంలోని సత్యశోధక్ పాఠశాలలో నిర్వహించిన పూలే వర్ధంతి కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్ పాల్గొన్నారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పూలే సేవలను కొనియాడారు. విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులను అందజేశారు. సాల్మన్, బాకారం రవి, ప్రిన్సిపాల్ నర్సయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తాహెర్‌బిన్ హందాన్

సంక్షిప్తం

స్టడీ మెటీరియల్ అందజేత

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయానికి గురువారం ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ నరేందర్‌రెడ్డి కేంద్ర, రాష్ట్ర పోటీ పరీక్షలకు చెందిన స్టడీ మెటీరియల్ అందజేశారు. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న విద్యార్థులకు డిసెంబర్ నుంచి ఉచిత భోజన వసతి ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. అధికారులు తారకం పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో జీజీహెచ్ సమన్వయంతో ఎయిడ్స్ దినం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రిన్సిపల్ రామ్మోహన్‌రెడ్డి, సిబ్బంది ఎన్ఎస్ఎస్ విభాగాల అధికారులున్నారు.

కళాకారుల ప్రదర్శన

ఇందల్వాయి: మండలంలోని గన్నారం, సిర్నాపల్లి, నల్లవెల్లి గ్రామాల్లో గురువారం ప్రజాపాలన ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ సాంస్కృతిక కళాకారుల బృందం ప్రదర్శనలు ఇచ్చారు. పాటలు పాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. కళాకారులు సతీష్, డప్పు రాజు, రవినాయక్, మమత, మనోజ, మీనా, రషీద్‌లు పాల్గొన్నారు.

డీఈవోకు వినతి

నిజామాబాద్‌అర్బన్: విద్యాశాఖ తప్పిదాల వల్ల ఆలస్యంగా పోస్టింగ్ ఇచ్చిన ఉపాధ్యాయులకు సర్వీస్ అందరితో సమానంగా ఇవ్వాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ నాయకులు కోరారు. ఈమేరకు వారు గురువారం డీఈవోకు వినతిపత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షుడు నీరాడి సాయిలు ప్రధాన కార్యదర్శి స్వామి నాయక్, సాగర్, ప్రకాష్ పవర్, అరుణ్, రాజేష్, సాగర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఘనంగా బ్రహ్మైక్య మహోత్సవం



డిచ్‌పల్లి: మండలంలోని ఖిల్లా డిచ్‌పల్లి (దీక్షానగరం) సద్గురు రాఘవ స్వామి ఆశ్రమం (వర్ణశాల) లో గురువారం బ్రహ్మైక్య మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం పతాకా విష్కరణ, గీతా పారాయణం, గురుదేవుల ఆరాధన, ఉపన్యాస కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ సాధు పరిషత్ ప్రధాన కార్యదర్శి కృష్ణానంద స్వామి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని సూచించారు. సహజానంద స్వామి, పలువురు సాధువులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో 1నుంచి ప్రజాపాలన విజయోత్సవాలు

నిజామాబాద్ సిటీ: మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో డిసెంబర్ 1నుంచి 9వరకు 'ప్రజాపాలన విజయోత్సవాలు'' నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా సాధారణ పనులతోపాటు అదనంగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు రూపొందించామన్నారు. ఈ పనులను శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, మెప్మా సీవో లు, వార్డు ఆఫీసర్లకు బాధ్యతలు అప్పగించామన్నారు. మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రాజేంద్ర కుమార్, అడిషనల్ కమిషనర్ శంకర్‌లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించనున్నారన్నా రు. రోజువారీ రిపోర్టులను ఎప్పటికప్పుడు సీడీఎంఏకు పంపనున్నట్లు కమిషనర్ తెలిపారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న టీపీఆర్‌వో చిదుర రమేష్



హాజరైన ఆర్పీలు, లబ్ధిదారులు

నిజామాబాద్ సిటీ: మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వీధుల్లో విక్రయాలు జరిపే చిరు వ్యాపారులకు ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ టౌన్ ప్రాజెక్టు అధికారి చిదుర రమేష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని అర్సపలి ఎస్‌బిఐలో గురువారం 'వీధి విక్రయదారుల లోన్ మేళా' నిర్వహించారు. ఈసందర్భంగా లబ్ధిదారులకు రుణాలపై అవగాహన కల్పించారు. రమేష్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన 'పీఎం స్వనిధి'లో భాగంగా అర్హులైన వీధి విక్రయదారులకు రుణాలు అందిస్తోందన్నారు. సోషల్ సెక్యూరిటీ స్కీం (సామాజిక భద్రతా పథకం)లో భాగంగా ఇన్సూరెన్సు సౌకర్యం అందిస్తున్నట్లు తెలిపారు. చిరు వ్యాపారం కోసం వీధి విక్రయదారులు ప్రయివేట్ వ్యక్తుల వద్ద రుణాలు తీసుకోవద్దని సూచించారు. ప్రభుత్వం అందించే లోన్లు తీసుకుని సురక్షితంగా ఉండవచ్చని సూచించారు. బ్యాంక్ ఖాతాలు లేనివారికి సైతం ఉచితంగా బ్యాంక్ ఖాతాలు తెరిపిస్తామన్నారు. డిజిటల్ లావాదేవీలు చేయడానికి ఆన్‌లైన్ ఖాతా నిర్వహణకు కావలసిన శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. బ్యాంకు మేనేజర్ కిషన్ రాథోడ్, ఫీల్డు ఆఫీసర్ స్వరూప, సీవోలు సంతోష్, సరిత, ఆర్పీలు సవిత, ఫర్హానా, ఫోజియా, లబ్దిదారులు పాల్గొన్నారు.

రైతు పండుగను జయప్రదం చేయాలి



సుభాష్‌నగర్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్న సందర్భంగా ప్రతిష్టాత్మకంగా ఈనెల 28 నుంచి 30వరకు నిర్వహిస్తున్న రైతు పండుగలో రైతులంతా భాగస్వాములై జయప్రదం చేయాలని నిజామాబాద్ ఏఎంసీ సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ అపర్ణ పిలుపునిచ్చారు. నగరంలోని శ్రద్ధానంద్ గంజ్‌లోగల కార్యాలయంలో గురువారం ఆమె విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అపర్ణ మాట్లాడుతూ.. రైతు పండుగలో మార్కెటింగ్‌శాఖ ఆధ్వర్యంలో స్టాళ్లను ఏర్పాటు చేస్తుందని, శాఖ ద్వారా రైతులకు కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలు, పథకాలు, సంక్షేమ కార్యక్రమాల గురించి అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. రైతు పండుగకు వెళ్లిన రైతులు మార్కెటింగ్‌శాఖ స్టాల్‌ను సందర్శించాలని కోరారు. సూపరింటెండెంట్ లాబన్, అధికారులు మధు, జీవన్‌రెడ్డి, శంకర్‌దాస్, గురుదాస్ పాల్గొన్నారు.

ఆలయాల్లో హుండీ లెక్కింపు



నిజామాబాద్ రూరల్: నగరంలోని గోల్‌హనుమాన్ ఆలయం హుండీని గురువారం లెక్కించారు. మొత్తం రూ.41,120 వచ్చాయని దేవాదాయశాఖ పరిశీలకురాలు కమల తెలిపారు. అలాగే జెండా బాలాజీ ఆలయ హుండీని లెక్కించారు. మొత్తం రూ.63,600 వచ్చాయని అధికారులు తెలిపారు. కార్యనిర్వహణాధికారి గింజుపల్లి వేణు, కాలనీవాసులు గంగారెడ్డి, మురళి, ఆలయ అర్చకులు జయరాజ్‌జోషి, నాగరాజాచార్యులు, జూనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు, ప్రశాంత్‌కుమార్ తదితరులు ఉన్నారు.





శ్రీనగర్ కాలనీలో ఫ్లెక్సీలను తొలగించడంతో విశాలంగా కనిపిస్తున్న రోడ్డు

ఫ్లెక్సీల తొలగింపు

సాక్షి ఎఫెక్ట్..



నిజామాబాద్ సిటీ: నగరంలో అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను బల్దియా అధికారులు తొలగించారు. 'సాక్షి' దినపత్రికలో 'విచ్చలవిడిగా ఫ్లెక్సీలు' అనే వార్త గురువారం ప్రచురితం కాగా.. బల్దియా అధికారులు స్పందించారు. శ్రీనగర్ కాలనీలో రోడ్డు కనిపించకుండా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించడంతో రోడ్డు విశాలంగా మారింది. ఫ్లెక్సీల ఏర్పాటుతో కాలనీ నుంచి వచ్చే వాహనాలు దగ్గరకు వచ్చేవరకు కనిపించకుండా ప్రమాదాలు జరిగాయి. ఫ్లెక్సీలు తొలగించడంతో కాలనీకి వెళ్లే రోడ్డు విశాలంగా మారింది. దీంతో కాలనీవాసుల ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లోనే కాక ప్రధాన రోడ్లపై కూడా వెలుస్తున్న ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

జనాభా దామాషా ప్రకారం సంక్షేమ పథకాలు



కేశాపూర్‌లో రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న గ్రామస్తులు

- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి
- కేశాపూర్‌లో అభివృద్ధి పనుల ప్రారంభం

నిజామాబాద్ రూరల్: జనాభా దామాషా ప్రకారం సంక్షేమ పథకాలు అమలు కానున్నాయని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. రూరల్ మండలంలోని కేశాపూర్ గ్రామంలో గురువారం బీటీ రోడ్డు పనులకు, చెక్‌డ్యామ్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఎన్నికల సమయంలో కేశాపూర్ గ్రామస్తులకు ఇచ్చిన హామీల మేరకు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేశానని పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో అర్హులైన అందరికి డిజిటల్ కార్డు ద్వారా సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. దేశంలో మొట్టమొదటిసారిగా సమగ్ర కుటుంబ సర్వే చేపట్టిన రాష్ట్రంగా తెలంగాణ అని గుర్తు చేశారు. రూరల్ మండలంలో ఇంటిగ్రేటెడ్ కళాశాల మంజూరు అయినట్లు తెలిపారు. అనంతరం గ్రామస్తులు ఎమ్మెల్యేను సన్మానించారు. గ్రామంలో మహిళా భవనం కోసం తన సొంత నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. పీసీసీ డెలిగేట్ బాడ్సి శేఖర్‌గౌడ్, పైస ఎల్లయ్య, ఏల్లోల సాయిరెడ్డి, అమృతాపూర్ గంగాధర్, మునిపెల్లి సాయిరెడ్డి, బాగిర్తి బాగారెడ్డి, శాంసన్, వాసు, విఠల్‌రెడ్డి, సంజీవ్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్, మహేందర్‌రెడ్డి, సాయిరెడ్డి, గంగారెడ్డి, కొసరాజు రామకృష్ణ, గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కొండాపూర్‌లో పశు వైద్య శిబిరం

సిరికొండ: మండలంలోని కొండాపూర్ గ్రామంలో గురువారం పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా పశు వైద్యాధికారి బాబురావు పశువులకు వైద్య పరీక్షలు జరిపారు. డీఎల్‌డీఏ సూపర్ వైజర్ కృష్ణ, వెటర్నరీ అసిస్టెంట్లు చంద్రశేఖర్, శ్రీనివాస్, గోపాలమిత్ర రంజిత్, సతీష్ పాల్గొన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	200
	(కిలోకు)	లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	78,900	వెండి(కిలో)	92,500
22 క్యారెట్స్	72,800	- నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	40	60	గాజరుగడ్డ	50	70
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	25	40
బీరకాయ	30	50	దోసకాయ	30	50
దొండకాయ	40	80	ఆలుగడ్డ	35	50
బీర్నీసుకాయ	50	80	గోబిగడ్డ	25	50
కాకరకాయ	40	80	గోబిపువ్వు	50	90
వంకాయ	40	60	బీట్‌రూట్	50	90
పాలకూర	30	50	కరివేపాకు	50	70
మెంతికూర	50	70	చామగడ్డ	40	70
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	80	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	60	90			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	అమరన్(తెలుగు)-10.25 భైరతి రణగల్(తెలుగు)-1.30,7.35 రోటి కపడా రొమాన్స్ - 4.30 10.30
స్క్రీన్-3	మోనా-02(ఇంగ్లిష్ 3డీ)-11.00, 7.35 అమరన్(తెలుగు)-1.25,10.30 ది సబర్మతి రిపోర్ట్-4.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	అమరన్ (తెలుగు) - 12.00, 3.30, 7.00, 10.30
స్క్రీన్-2	మోనా-2(3డీ ఇంగ్లిష్)-11.00,1.25, 6.45, 9.10 కేశవ చంద్ర రమావత్(కేసీఆర్)-తెలుగు-3.50
స్క్రీన్-3	ఝూన్సీ ఐపీఎస్(తెలుగు)-10.25 ఫస్ట్ కేస్ ఆఫ్ ఉద్వేగం(తెలుగు)-1.45 భైరతి రణగల్(తెలుగు)-4.30 లక్కీ భాస్కర్(తెలుగు)-7.25 జీబ్రా(తెలుగు)- 10.40
స్క్రీన్-4	కేశవ చంద్ర రమావత్(కేసీఆర్)-(తెలుగు)-10.05 రోటి కపడా రొమాన్స్ (తెలుగు)-1.00,7.15 ఉక్కు సత్యాగ్రహం(తెలుగు)-4.15 భైరతి రణగల్(తెలుగు)-10.30
లలితామహల్	భైరతి రణగల్(తెలుగు)
దేవి	జీబ్రా(తెలుగు)-11.15,6.15 మెకానిక్ రాకీ (తెలుగు)-2.15,9.15
నటరాజ్	అమరన్ (తెలుగు)
విజయ్	కంగువ 3డీ (తెలుగు)